సినిమా ప్రత్యేక అనుబంధం

నేటి దినపత్రిక

# సూర్య చిత్ర

www. suryaa.com

శుక్రవారం 4 ఏప్రిల్ 2025

suryachitramagazine@gmail.com




# గల్లంతయిన మోనాలిసా ఆశలు





కుంభమేళాలో పూసలు అమ్ముకొని దేశం దృష్టిని ఆకర్షించిన నీలి కళ్ల సుందరి మోనాలిసా బాలీవుడ్ ఆశలు గల్లంతయ్యాయి. మోనాలిసాకు సినిమాలో ఛాన్స్ ఇప్పిస్తానని చెప్పిన డైరెక్టర్ సనోజ్ మిశ్రాను రేప్ కేసులో ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ కేసులో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. మహాకుంభమేళలో పూసలు అమ్ముకునే మోనాలిసాను హీరోయిన్ చేస్తానన్న డైరెక్టర్ జైలు పాలయ్యాడు. రేప్ కేసులో డైరెక్టర్ సనోజ్ మిశ్రాను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. మోనాలిసాతో పాటు సనోజ్ మిశ్రా కూడా చాలా పాపులర్ అయ్యారు. ఈ కేసులో మిశ్రా ముందస్తు బెయిల్ కోసం కోర్ట్ ని ఆశ్రయించగా, కోర్ట్ బెయిల్ పిటిషన్‌ని తిరస్కరించింది. దీంతో ఢిల్లీ పోలీసులు ఆయన్ని అరెస్ట్ చేశారు. సనోజ్ మిశ్రా 28ఏళ్ల వయసున్న ఓ అమ్మాయికి సినిమా ఆఫర్ ఇస్తానని లోబరుచుకున్నాడని ఆరోపణలు వచ్చాయి. . సినిమా ఆఫర్ ఆశ చూపించి ముంబాయిలో ఆమెతో సహజీవనం చేసినట్టు తెలుస్తోంది. సనోజ్ మిశ్రా తనపై పలుమార్లు పై అత్యాచారం చేశాడని ఆమె ఆరోపించింది. తనని వివాహం చేసుకుంటానని మోసం చేశాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మూడు సార్లు గర్భస్రావం చేయించుకోవాలని బలవంతం చేశాడని, ఇప్పుడు మోసం చేస్తున్నాడని చెప్పి ఆ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. 28 ఏళ్ల మహిళ ఫిర్యాదు ఆధారంగా సెంట్రల్ ఢిల్లీలోని నబీ కరీం పోలీస్ స్టేషన్‌లో మిశ్రపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని పోలీసులు వెల్లడించారు.

అత్యాచారం, దాడి, గర్భస్రావం కలిగించడం, బెదిరింపులకు సంబంధించిన సెక్షన్ కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆ యువతి గర్భస్రావాలకు సంబంధించిన వైద్యా ఆధారాలను కూడా పోలీసులు సేకరించినట్టు సమాచారం. ఈ దెబ్బతో మోనాలిసా ఆశలు గల్లంతయ్యాయని అంటున్నారు నెటిజన్లు. సినిమా పేరుతో ఆశలు రేకెత్తించి ఇప్పుడు మధ్యలోనే ఆమెని వదిలేసిన పరిస్థితి నెలకొందని అంటున్నారు.





ఇదిలా ఉంటే.. ఈ కేసులో ట్విస్ట్ నెలకొంది. తనపై ఎలాంటి లైంగిక దాడి జరగలేదని.. సనోజ్ అమాయకుడని సదరు యువతి తెలిపింది. అతడిని కావాలనే కొందరు ఇలా ఇరికిస్తున్నారని చెబుతూ ఓ వీడియో రిలీజ్ చేసింది. తాను సనోజ్ తో ఉండడం.. ఇద్దరి మధ్య గొడవలు పడడం నిజమే అని.. కానీ ఎప్పుడూ ఆయన తనపై లైంగిక దాడికి పాల్పడలేదని వీడియోలో వివరించింది.

# గల్లంతయిన మోనాలిసా ఆశలు

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 4 ఏప్రిల్ 2025




ప్రణీత సుభాష్ సౌత్ ఇండియన్ సినీ నటి  మోడల్, దక్షిణ భారత సినిమాల్లో ప్రధానంగా నటిస్తున్నారు. ప్రణీత సుభాష్ 17 అక్టోబర్ 1992న బెంగుళూరులో వైద్యుల కుటుంబంలో జన్మించారు. ఆమె తండ్రి వైద్యుడు, తల్లి స్త్రీ ప్రసూతి వైద్యనిపుణురాలు. వారు బెంగళూరులో ఓ ఆసుపత్రిని నడిపుతూంటారు. ఆమె తన తల్లిదండ్రులకు ఏకైక కుమార్తె. ఆర్యన్ ప్రెసిడెన్సీ పాఠశాలలో తన పాఠశాల విద్యను పూర్తిచేసింది.

పూరి జగన్నాథ్ తెలుగులో తీసిన పోకిరి సినిమా కన్నడ రీమేక్ పోర్కి సినిమాతో కన్నడలో, ఏం పిల్లో ఏం పిల్లడో సినిమాతో తెలుగులో తెరంగేట్రం చేసింది. పోర్కి హిట్ తర్వాత సిద్దార్థ్ సరసన తెలుగులో తను నటించిన బావ సినిమా తనకు మంచి పేరు వచ్చింది. ప్రణీత కు  తెలుగులో అత్తారింటికి దారేది సినిమా ద్వారా ప్రేక్షకుల నుంచి మంచి మార్కులు కొట్టేసింది దాంతో అగ్ర హీరోయిన్ గా ఎదిగింది. ఆ తర్వతా పాండవులు పాండవులు తుమ్మెద, రభస, బ్రహ్మోత్సవం, డైనమైట్ వంటి మొదలగు చిత్రాలలో నటించారు.

పేరుకే తెలుగమ్మాయి కానీ కెరీర్ మొత్తంలో ఎక్కువగా బాలీవుడ్‌లోనే ఎక్కువగా నటించింది శోభితధూళిపాళ. టాలీవుడ్ లో పలు సినిమాల్లో నటించినప్పటికీ శోభితకు అనుకున్న స్థాయిలో స్టార్‌డమ్ మాత్రం దక్కలేదు. గతేడాది డిసెంబర్ లో నాగ చైతన్యను పెళ్లి చేసుకుని సినిమాల నుంచి కొంత గ్యాప్ తీసుకున్న శోభిత ఇప్పుడు మళ్లీ తిరిగి సినిమాల్లో బిజీ అవ్వాలని రెడీ అవుతోంది. అందులో భాగంగానే శోభితకు ఓ బంపరాఫర్ వచ్చినట్టు తెలుస్తోంది. సెన్సేషనల్ డైరెక్టర్ పా. రంజిత్ దర్శకత్వంలో శోభితకు ఆఫర్ వచ్చినట్టు తెలుస్తోంది. రంజిత్ సినిమాలో కథ, పాత్రలు, క్యారెక్టరైజేషన్ ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. రంజిత్ కథలే కాదు, ఆయన డైరెక్షన్ కూడా ఇతరుల సినిమాలకు చాలా భిన్నంగా ఉంటుంది. ప్రస్తుతం రంజిత్ చేస్తున్న సినిమా వెట్టువన్. దినేష్ హీరోగా, ఆర్య విలన్ గా నటిస్తున్న ఈ సినిమాలో అశోక్ సెల్వన్, ఫహాద్ ఫాజిల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అలాంటి పెద్ద సినిమాలో ఇప్పుడు శోభిత హీరోయిన్ ఛాన్స్ కొట్టేసిందని సమాచారం. అయితే ఇంకా దీనికి సంబంధించిన అఫీషియల్ అనౌన్స్‌మెంట్ బయటకు రాలేదు. పా .రంజిత్ సినిమాలో నటించే ఆర్టిస్టులకు ఎవరికైనా మంచి గుర్తింపు దక్కుతుంది.అలాంటి రంజిత్ డైరెక్షన్ లో నటించే ఛాన్స్ వచ్చిందంటే శోభితకు ఇది బంపారఫర్ అనే చెప్పాలి.



సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 4 ఏప్రిల్ 2025


ఒక్కో దర్శకునికి ఒక్కో శైలి ఉంటుంది. కానీ, ఏ శైలిలో అయినా, ఏ తరహా అయినా, ఎటువంటి ట్రెండ్ అయినా తనకంటూ ఒక ప్రత్యేకతను చూపిస్తూ సినిమాలు సృష్టించిన ఆల్ రౌండర్ దర్శకులు సింగీతం శ్రీనివాసరావు. ఆయనకు తెలుగులో ఎంత పేరుందో, తమిళ, కన్నడ భాషల్లో అంత పేరు ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే, ఆయనవన్నీ పాన్ ఇండియా కాన్సెప్ట్ లే!

ఆయన తెరకెక్కించిన దృశ్యకావ్యాల్లో నందమూరి బాలకృష్ణతో శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన 'ఆదిత్య 369' ముందువరుసలో నిలుస్తుంది. 34 సంవత్సరాల తర్వాత సరికొత్తగా ముస్తాబై ఈతరం

ఇద్దరు ముగ్గురు పెద్ద పెద్ద ప్రొడ్యూసర్లకు స్టోరీ గురించి చెప్పారు. కానీ వారికి సైన్స్ ఫిక్షన్ అనే కాన్సెప్ట్ అర్థం కాలేదు. ఇదేదో ఒక ఫాం టసీ సినిమా అనుకున్నారు. కానీ ఎస్పీ బాలసుబ్రమణ్యం గారు మాత్రం కథను బాగా నమ్మారు. కృష్ణ ప్రసాద్ గారికి చెప్పారు. ఆయనకు కూడా సైన్స్ ఫిక్షన్ అనేటు వంటి జోనర్ గురించి తెలియదు. కానీ ఆయన గొప్ప తనం ఏంటంటే.. పెద్ద పెద్ద నిర్మాతలే ఇదేమిటని సందే హిస్తున్న సమయంలో ఇందులో ఏదో ఉంది అనేటువంటి ఫీలింగ్ ఆయనకు వచ్చింది. ఇది మామూలు ఫాంటసీ కాదు.. మామూలు చరిత్ర కాదు.. ఇది ఇంకేదో ఉంది.. అని చెప్పి ఒక గుడ్డి నమ్మకంతో కృష్ణప్రసాద్ గారు దూకే శారు (నవ్వులు). అంటే ముందు అని ఒక కంప్లీట్ సెక్షన్ ఉంది. ఫ్యూచరాలజీ అనేది చాలా పెద్ద సబ్జెక్ట్. ఉదాహరణకు ఒక ఏరియాలో ఒక యూనివర్సిటీనో లేదా కాలేజీనో కట్టాలనుకోండి.. 50, 70 సంవత్సరాల తర్వాత ఆ ఏరియా ఎలా ఉంటుంది? అనే దాన్ని స్టాటిస్టిక్స్‌తో అంచనా వేయడమే ఫ్యూచరాలజీ. ఎన్నెన్ని రోడ్లు వస్తాయి? ఎంతమంది పాపులేషన్ పెరుగుతారు? ప్రజలకు ఎలా ఉంటుంది? ఇవన్నీ అంచనా వేయాలి. అది అసలైన మెయిన్ ఫ్యూచరాలజీ. కానీ ఫ్యూచరాలజీలో నాకు కావాల్సింది కట్టు కథలు. కాబట్టి నేను, జంధ్యాల కూర్చుని ఇమాజిన్ చేసుకుని ఫ్యూచర్‌కి సంబంధించిన సన్నివేశాలను అల్లుకున్నాము.

**స్క్రిప్ట్ వర్క్ కంప్లీట్ చేయడానికి ఎంత సమయం పట్టింది ?**

సింగీతం : బేసిక్ లైన్ అనుకున్న తర్వాత నేను, జంధ్యాల రెండు వారాల పాటు కూర్చుని డిస్కస్ చేశాం. కృష్ణ ప్రసాద్, బాలసుబ్రహ్మణ్యం కూడా ఇన్వాల్వ్ అయ్యారు. మా ఇంట్లో, పామ్‌గ్రోవ్ హోటల్‌లో సిట్టింగ్స్ జరిగాయి. 15 రోజుల పాటు సీన్‌వైజ్‌లే అవుట్ వేశాము. ఆ వెంటనే నెలన్నర రోజుల్లో జంధ్యాలగారు డైలాగ్స్ రాసేశారు. తర్వాత ఒక ఎక్స్ట్రా కాంట్రిబ్యూట్ చేశాము. అంటే పాస్ట్, ప్రెజెంట్, ఫ్యూచర్‌కు కనెక్షన్ లింక్ లేదనిపించింది.



# శ్రీకృష్ణదేవరాయలు పాత్రలో బాలకృష్ణని తప్ప మరొకరిని ఊహించలేను

ప్రేక్షకుల్ని సైతం మంత్రముగ్ధుల్ని చేసేందుకు "ఆదిత్య 369" ఏప్రిల్ 4న వస్తున్న సందర్భంగా.. ఆ చిత్ర విశేషాల్ని ఎంతో ఇష్టంగా నెమరు వేసుకున్నారు 93 ఏళ్ళ నవ యువ దర్శకులు సింగీతం శ్రీనివాసరావు.

34 ఏళ్ల క్రితం విడుదలైన ఆదిత్య 369 సినిమా మళ్లీ ఇప్పుడు రీ రిలీజ్ కావడం, ఇప్పుడున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైనటువంటి 4కె **డిజిటలైజేషన్, 5.1 సౌండ్ మిక్స్‌తో వస్తుండటం ఎలా అనిపిస్తుంది సార్..?**

సింగీతం : ఇది చాలా చాలా వండర్ ఫుల్ ఎక్స్పీరియన్స్. ఎందుకంటే అప్పుడెప్పుడో మేము ఆదిత్య 369 సినిమాను ఒక టైప్ ఆఫ్ టెక్నికల్ యాక్సిలెరెన్స్‌లో చేశాము. ఇంత టెక్నికల్ అడ్వాన్స్మెంట్ ఉంటుందని అప్పుడు మాకు తెలియదు. ఇంత టెక్నాలజీ వచ్చిన తర్వాత.. అరెరే ఈ సినిమాని ఇప్పుడు సినిమాను తీసుంటే బాగుండే అనిపించిన క్షణాలు ఉన్నాయి. నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ సినిమాను కంప్లీట్‌గాఅప్‌గ్రేడ్ చేసి, కాంటెంపరరీ టెక్నాలజీకి ఈక్వెల్‌గా చేసి రీ రిలీజ్ చేస్తానంటే.. ఆసక్తి ఉన్న ప్రేక్షకులకే కాదు నాలాంటి వాళ్లకి కూడా చూడాలనిపిస్తుంది. నిజంగా ఇది ఒక థ్రిల్లింగ్ ఎక్స్పీరియన్స్.. చాలా బాగుంది.. ఇంట్రెస్టింగ్‌గానూ ఉంది.

**ఇటువంటి సైన్స్ ఫిక్షన్ మూవీ చేద్దామన్న ఆలోచన ఎప్పుడు మొదలైంది సార్?**

సింగీతం : చాలామంది 'బ్యాక్ టు ద ఫ్యూచర్ ' ఇన్స్పిరేషన్‌తో ఈ సినిమా తీశానని అంటారు. కానీ కాదు. నేను కాలేజీ రోజుల్లోనే హెచ్. జి. వెల్స్ రచించిన నవల 'ది టైం మిషన్ ' చదివాను. అది వేరే కథ. టైం ట్రావెల్, సైన్స్, ఫిక్షన్.. ఇవన్నీ అందులో ఉంటాయి. వాటి గురించి కాలేజ్ మేట్స్ తో డిస్కస్ చేయడం జరిగింది. అయితే బ్లాక్ అండ్ వైట్ లో టైం ట్రావెల్ కాన్సెప్ట్ తో టైం మెషిన్ సినిమాలు హాలీవుడ్‌లో చాలా వచ్చాయి. నేను డైరెక్టర్ అయిన తర్వాత ఇది ఒక సబ్జెక్టుగా తీస్తే బాగుంటుంది అన్న ఆలోచనతో దానికి సంబంధించిన లైన్ ఆర్డర్ మొత్తం రఫ్‌గా పెట్టుకున్నాను, ఆ తర్వాత ఇది ఎలా చేద్దాం? ఎవరితో చేద్దాం? అని ఆలోచిస్తున్నప్పుడు.. బెంగళూరు ఫ్లయిట్‌లో ఎస్పీ బాలసుబ్రమణ్యంతో నేను ట్రావెల్ చేయడం జరిగింది. ఆ సమయంలో ఇద్దరం అదీ ఇదీ మాట్లాడుకుంటుండగా.. నా దగ్గర ఒక సబ్జెక్టు ఉందని నేను చెప్పడం మొదలుపెట్టాను. ఆయన ఫుల్ ఎక్సైట్ అయ్యారు. 'కాన్సెప్ట్ చాలా బాగుంది.. మనం ఇది తప్పకుండా చేయాలి' అని అన్నారు. శివలెంక కృష్ణ ప్రసాద్ గారికి తెలుసో తెలియదో.. ఎస్పీ బాలసుబ్రమణ్యం గారు వెనుక చూసుకోలేదు. ఎలా చేస్తామో తెలియదు. స్విమ్మింగ్ గురించి తెలుసుకుని నీళ్లలోకి దూకడం కాదు.. ముందు నీళ్లల్లోకి దూకి స్విమ్మింగ్ నేర్చుకోవడం అన్న చందంగా చేశారు. ఆ క్రెడిట్ మొత్తం కృష్ణ ప్రసాద్‌దే. చాలా గట్ ఫీలింగ్‌తో ముందుకు వచ్చారు.

**కాస్టింగ్ విషయానికి వస్తే..** నాకు స్క్రిప్ట్ లైన్‌లోనే ఉంది. ప్రస్తుత రోజుల్లో ఒక సైంటిస్ట్ టైం ట్రావెల్ మెషిన్ కనిపెడతాడు. అందులో పాస్ట్ లోకి వెళ్తారు. అలాగే ఫ్యూచర్లోకి వెళ్తారు. పాస్ట్‌కి వెళ్ళినప్పుడు చరిత్రకు సంబంధించి మనకు తెలిసిందిగా ఉండాలి. మరీ పురాణాల్లోకి, త్రేతా యుగంలోకి, మహాభారతంలోకి వెళ్లాలన్నది నా మైండ్ లో లేదు. మొట్టమొదటిగా నేను అనుకున్నది ఏమిటంటే.. ఇండియన్ ఇండిపెండెన్స్ డే రోజుకు వెళ్లాలని. కానీ అక్కడి కథలో హీరో ఇన్వాల్వ్ అవ్వడానికి స్కోప్ లేదు. ఎక్కడికి వెళ్ళినా హీరో కథలో ఇన్వాల్వ్ అవ్వాలి. అప్పుడు చూస్తే.. రెండే రెండు చరిత్రకు సంబంధించిన ఘట్టాలు దొరికాయి. ఒకటి రాయలవారు భువన విజయం.. మరొకటి అక్బర్. అక్బర్ కాలంలో బీర్బల్, అనార్కలి, సలీం వీళ్ళందరూ ఉన్నారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో తిమ్మరుసు, తెనాలి రామకృష్ణుడు, అష్టదిగ్గజాలు, వారికి సంబంధించిన కథలు.. అవన్నీ ఉంటాయి. అక్బర్ – బీర్బల్‌కు సంబంధించి ఆల్రెడీ తీశారు.. నాకంత నచ్చలేదు. అందుకే కృష్ణదేవరాయల కాలాన్ని ఎంచుకున్నారు. పైగా అప్పటికే ఎన్టీ రామారావుగారు శ్రీకృష్ణదేవరాయల పాత్ర వేశారు. అలాగే 'మహామంత్రి తిమ్మరుసు' కు నేను పని చేశాను. స్క్రిప్ట్ కూడా ఒక వెర్షన్ రాశాను పింగళి నాగేంద్రరావుకి. ఆ రోజుల్లో నాచేత ఒకొక స్క్రిప్ట్ ఫస్ట్ వెర్షన్ రాయించేవారు. ఆ విధంగా తిమ్మరుసు స్క్రిప్ట్ లో నేను బాగా ఇన్వాల్వ్ అయ్యాను. శ్రీకృష్ణదేవరాయల పాత్ర నాకు చాలా ఇష్టం. ఇక ఆ పాత్ర ఎవరు వేయాలని ఆలోచిస్తున్నప్పుడు.. ఒకే ఒక వ్యక్తి మదిలో వచ్చారు. నాడు రామారావుగారు వేసిన శ్రీకృష్ణదేవరాయల పాత్రలో నేడు అంతే అద్భుతంగా రాణించాలంటే బాలకృష్ణకు మాత్రమే సాధ్యమవుతుందని మేము నిర్ణయించుకున్నాము. ఆ తర్వాత ఆయన్ను సంప్రదించడం, కథ చెప్పడం.. బాలకృష్ణకి స్టోరీ బాగా నచ్చి సినిమా చేద్దామని వెంటనే ఒప్పుకోవడం చకచకా జరిగిపోయాయి. అయితే ఇక్కడ పాస్ట్‌తో పాటు ఫ్యూచర్ స్టోరీ కూడా చాలా ఇంపార్టెంట్. కృష్ణదేవరాయల కథ అందరికీ తెలిసిందే. భవిష్యత్తులోకి వెళితే ఏ రకంగా ఉంటుందనేది పూర్తి ఊహా ఆలోచన. అప్పుడే అమెరికన్ లైబ్రరీకి వెళ్లాను. అక్కడ ఫ్యూచరాలజీ అప్పుడే రాయలవారి కాలం నాటి వజ్రాన్ని వర్తమానం, భవిష్యత్తుతో ముడి పెట్టాము. అలా భూత భవిష్యత్తు వర్తమాన కాలాలకు లింక్ చేశాను. వజ్రానికి సంబంధించిన ఎపిసోడ్‌ను యాడ్ చేసి స్క్రిప్ట్‌ను పూర్తి చేశాము.

**మ్యూజిక్ డైరెక్టర్, ఆర్ట్ డైరెక్టర్, కెమెరామెన్ ఇలా టెక్నీషియన్లను చాలా గొప్ప గొప్ప వాళ్లను తీసుకున్నారు.. దీనిపై మీరేమంటారు..?**

సింగీతం : మ్యూజిక్ డైరెక్టర్‌గా ముందు నుంచి ఇళయరాజానే అనుకున్నాము. ఆయన వద్దకు వెళ్లడం, చెప్పడం.. ఇళయరాజా కూడా సంతోషంగా ఒప్పుకోవడం, కథలో ఇన్వాల్వ్ కావడం జరిగింది. కెమెరామెన్ విషయంలో మాత్రం దైవ నిర్ణయం. ఎందుకంటే మొట్టమొదట పి.సి.శ్రీరామ్‌ని అనుకున్నాము. ఫస్ట్ షెడ్యూల్‌కు ఆయనే పని చేశారు. అయితే సడన్‌గా ఆయన జబ్బుపడ్డారు. దాంతో సినిమాకు వర్క్ కంటిన్యూ చేయలేకపోయారు. మళ్లీ షూటింగ్‌కు పిలుస్తామేమో అన్న భయంతో ఆయన్ను చూసేందుకు కూడా మమ్మల్ని శ్రీరామ్ మదర్ అనుమతించలేదు. శ్రీరామ్ చెప్పేశారు నేను చేయలేను.. వేరేవాళ్లను చూసుకోమని. అక్కడ నుంచి రెండు మాసాల పాటు రాయలవారి ఎపిసోడ్ చేయాలని ప్లాన్ చేశాము. సరిగ్గా అదే సమయంలో వి.ఎస్.ఆర్. స్వామి ఆ డేట్స్‌లో ఖాళీ అయ్యారు. ఆయన వద్దకు వెళ్లగా.. వెంటనే ఒప్పుకున్నారు. వి.ఎస్.ఆర్. స్వామి కాల్షీట్స్ అయిపోగానే.. భవిషత్తు ఎపిసోడ్ మొత్తాన్ని కబీర్ లాల్ ఛాయాగ్రహణం చేశారు. నిజంగా ముగ్గురు కెమెరామెన్లు పని చేయడం దైవ నిర్ణయం.

**ఆర్ట్ డైరెక్టర్ పేకేటి రంగా ఆ టైమ్ మెషిన్ ను ఎలా డిజైన్ చేశారు..?**

సింగీతం : రాయులవారి సెట్ మొత్తాన్ని పేకేటి రంగాగారే డిజైన్ చేశారు. టైం మెషిన్ డిజైన్ చేయడానికి మొదట మేము స్కెచెస్ వేసుకున్నాము. టైం మెషిన్ రియల్‌గా ఉండాలని నేను అనుకున్నాను. స్కెచెస్ మీద డిస్కషన్స్ అనంతరం పేకేటి రంగా చిన్న సైజులో టైం మెషిన్ మోడల్ చేశాడు. అది ఓకే అనుకున్నాక.. సెట్‌లో పెద్దగా టైం మెషిన్‌ను తయారు చేశాడు. లోపలికి వెళ్ళేటట్టుగా స్టెప్స్, ఛైర్స్, గ్లాస్ ఇవన్నీ పెట్టాడు. మెషిన్ తిరగడానికి మోటర్, స్మోక్ రావడానికి గ్యాస్ వంటివి ఏర్పాటు చేశాడు. అందుకే అది స్క్రీన్ పై చాలా రియల్‌గా ఉంటుంది.

**ఆర్టిస్టల సెలక్షన్ విషయంలో చాలా కేర్ తీసుకున్నారు.. దీనిపై ఏమంటారు?**

సింగీతం : బాలకృష్ణని ముందు అనుకున్నాం. ఆ తర్వాత కృష్ణప్రసాద్ ఆర్టిస్టల సెలక్షన్ బాధ్యత తీసుకున్నారు. హీరోయిన్‌గా విజయశాంతి ఉంటే బాగుంటుందని కృష్ణప్రసాద్, బాలకృష్ణ భావించారు. ఆమె కూడా చాలా ఎక్సైట్ అయింది. కానీ ఆమె కాల్షీట్లు సెట్ అవ్వలేదు. ఈ పర్టికులర్ సబ్జెక్టుకు ఆర్టిస్టల టైం అనేది మోర్ ఇంపార్టెంట్. కావాల్సినప్పుడు ఆర్టిస్టులు అందుబాటులో ఉండటం ఎంతో అవసరం. మోహిని అనే అమ్మాయి ఎలా వచ్చిందంటే.. మైఖేల్ మదన కామ రాజన్ సినిమాకు వర్క్ చేస్తున్న సమయంలో దర్శకరచ యిత పంజు అరుణాచలంతో మాట్లాడుతున్నాను. ఆయనకు హార్స్ రేసులపై మక్కువ ఎక్కువ. ఎప్పుడూ హార్స్ రేసులకు సంబంధించి పుస్తకాలు పట్టుకుని ఉండేవారు. మేమిద్దరం మాట్లాడుకుంటూ ఉండగా.. ఆయన చెప్పారు. తమ హార్స్ క్లబ్‌లో సెక్రటరీ కూతురు ఉంది.. చూడచక్కగా ఉంటుందంటూ మోహినిని పరిచయం చేశారు. అప్పటికే తమిళంలో ఆమె రెండు సినిమాలు చేసి ఉంది. దాంతో ఆమెను ఆడిషన్ చేశాము. యాక్టింగ్, డ్యాన్స్ చక్కగా చేస్తుంది.. పైగా అడిగినన్ని కాల్షీట్స్ ఇచ్చేందుకు కూడా ఎటువంటి అభ్యతరం చెప్పలేదు. కెమెరామన్ పీసీ శ్రీరామ్ కూడా మోహినిని రికమండ్ చేశారు. అలాగే టినూ ఆనంద్‌తో నాకు ముందు నుంచి పరిచయం ఉంది. ప్రొఫెసర్ పాత్రకు బాగా నప్పుతారని ఆయన్ను తీసుకున్నాము. ఇక రెగ్యులర్ సినిమాల్లో మాదిరి భయపెట్టే విలన్ కాకుండా పిల్లలకు కూడా ఎంటర్టైనింగ్‌గా అనిపించే విలన్ కావాలని అమ్రీష్ పురిని ఎంచుకున్నాము. ఆయన క్యారెక్టర్‌ను కూడా కొంచెం ఫన్నీగా డిజైన్ చేశాము.

**ఇంత పెద్ద కాస్టింగ్, ఇంత పెద్ద స్పాన్ ఉన్న కూడా కేవలం110 రోజుల్లోనే షూటింగ్‌ను ఎలా ఫినిష్ చేయగలిగారు ?**

సింగీతం: 'మాయాబజార్' వంటి డబుల్ వెర్షన్ సినిమాను అంతకంటే తక్కువ రోజుల్లోనే కంప్లీట్ చేశారు. పక్కా ప్లానింగ్ అనేది చాలా ముఖ్యం. ఇప్పటి సినిమాలకు ఇన్నిన్ని రోజులు పడుతోందంటే సరైన ప్లానింగ్ లేకపోవడమే కారణమని నేను భావిస్తాను. హాలీవుడ్‌లో కూడా పెద్ద పెద్ద పిక్చర్స్ కోసం రెండు మూడేళ్లు స్టోరీ బోర్డింగ్‌కు, ప్లానింగ్‌కు తీసుకుంటారు. ఒక్కసారి షూటింగ్ స్టార్ట్ చేశారంటే టకాటకా ఫినిష్ చేస్తారు. హాలీవుడ్‌లో పెద్దపెద్ద సినిమాలను 8 వారాల్లోనే పూర్తి చేసిన సందర్భాలు ఉన్నాయి. ప్లానింగ్ అనేది కరెక్ట్‌గా చేస్తే నిర్ణీతమైన రోజుల్లోనే షూటింగ్ కంప్లీట్ అవుతుందన్నది నా నమ్మకం.

సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 4 ఏప్రిల్ 2025


(గతవారం తరువాయి)

శాంసన్ అండ్ డివైలా అనే హాలీవుడ్ చిత్రం స్ఫూర్తితో రూపొందిన ఈ చిత్రానికి జ్ఞాన ముఖర్జీ దర్శకుడు. ఆ చిత్రంలో నాయిక పాటలను ఆమెచేతే పాడించడమా లేక లతామంగేష్కర్ పాడడమా అనే విషయంలో తర్జన భర్జనలు జరిగాయి. భానుమతి పాడితేనే బాగుంటుందని దర్శకుడు తీర్మానించడంతో ఆ చిత్రంలో తన పాటలన్నీ భానుమతే పాడారు. ఒకరోజు రికార్డింగ్ లతామంగేష్కర్ వచ్చి ఆ పాటలను విని భానుమతికి కంగ్రాట్స్ చెప్పడం చెప్పుకోదగ్గ విశేషం. ఈ సందర్భంగా భానుమతి మరో నటికి ప్లేబ్యాక్ పాడడం గురించి కూడా చెప్పుకోవాలి. 'చండీరాణి' హిందీ వెర్షన్లో ఓ పాట ఉంది. ఆ చిత్రంలో ఎస్వీఆర్‌కు ఉంపుడుగత్తెగా విద్యావతి (నేటి తమిళనాడు ముఖ్యమంత్రి, నాటి ప్రముఖ నటి జయలలిత తల్లిగారైన నటీమణి సంధ్యకు సోదరి) నటించారు. ఆమెపై చిత్రీకరించాల్సిన పాటను మొదట లతా మంగేష్కర్ చేత పాడించాలనుకున్నారట. కానీ తప్పనిసరి పరిస్థితుల్లో ఆ పాటను భానుమతిగారే పాడాల్సి వచ్చింది. భానుమతి షంషేర్ చిత్రం షూటింగ్‌కు ముంబై వెళ్లినపుడు ప్రసిద్ధ నటుడు, దర్శక నిర్మాత సొహ్రాబ్ మోదిని కలుసుకోవడం తటస్థించింది. అప్పట్లో ఆయన ఝాన్సీ రాణి చిత్రాన్ని నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఆ సంగతి తెలుసుకున్న భానుమతి ఝాన్సీరాణి పాత్ర పట్ల తనకున్న అభిమానంకొద్దీ ఆ పాత్రను ధరించడానికి సుముఖతను వ్యక్తం చేశారు. అందుకు ఆయన భానుమతి అర్హతను ప్రశంసిస్తూనే, తన భార్య మెహతాబ్ ఆ పాత్రను ధరించనున్నట్లు చెప్పారు. తనకు తానుగా ఓ పాత్రను ధరించడానికి ఆసక్తిని ప్రకటించడం భానుమతి చలనచిత్ర జీవితంలో అదే తొలిసారి, చివరిసారి అని చెప్పవచ్చు.

ఎవిఎం వారు తీసిన 'బామ్మమాట బంగారుబాట'కు మూలమైన తమిళ చిత్రంలో ప్రముఖ హాస్యనటీమణి మనోరమ (అత్యధిక చిత్రాల్లో నటించిన ఏకైక నటీమణిగా మనోరమ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానం పొందారు) నటించారు. ఆ పాత్రలో భానుమతి నటించినా, తను మనోరమ స్థాయిలో నటించలేక పోయానంటూ ఆ భావాన్ని బహిరంగంగా వ్యక్తం చేశారు. 'తెలుగులో కూడా మనోరమే చేసి ఉంటే బావుండేది' అని భానుమతి అన్నమాట గురించి విన్న మరోరమకు 'భానుమతి అంతటి నటీమణి అలా అనడమా'అని ఆమె విశాల హృదయానికి, ఆనందంతో కళ్లనీళ్లు పెట్టుకున్నారట! భానుమతి గాయనీమణుల్లో ఎస్.వరక్ష్మి, పి.లీల, పి.సుశీల, లతామంగేష్కర్ ఇత్యాది వారిని విశేషంగా అభిమానించే వారు. గాయనిగా ఆమె ప్రతిభ, పాడిన పాటలు ప్రేక్షకాభిమానులకు సుపరిచితాలే. ఆమె ఎప్పటికప్పుడు మారుతున్న ట్రెండ్‌ను నిశితంగా గమనిస్తూ, తదనుగుణంగా వ్యవహరించే వారు. అందువల్లే 'పత్తుమాద బంధం' అనే తమిళ చిత్రంలో ఓ ఆంగ్ల గీతాన్ని ఉషాఉతప్తో కలిసి సమర్థంగా పాడగలిగారు. అలాగే 'తోడు నీడ'లో ఆమె పాడిన ఆంగ్ల గీతం 'వెన్ ఐ వాజ్ జస్ట్ ఎ లిటిల్ గర్ల్.. ఐ ఆస్క్ మై మదర్.. విల్ ఐ బి ప్రెటీ, విల్ ఐ బి రిచ్' చాలా మందికి గుర్తుండే ఉంటుంది.

ఎన్టీఆర్, భానుమతి జంటగా అనేక ప్రతిష్టాత్మక చిత్రాల్లో నటించారు. మొదటగా 'మల్లీశ్వరి' చిత్రంలో వీళ్లిద్దరూ కలిసి నటించడం జరిగింది. తెలుగు చలన చిత్ర రంగంలో అదొక అపురూప కళాఖండం. విషయం ఏమిటంటే భానుమతి అప్పటికే ఒక వెలుగు వెలిగి ఇక నటనా రంగం నుంచి దాదాపు విరమిద్దాం అనుకుంటున్న తరుణంలో ఈ చిత్రంతో సెకండ్ ఇన్నింగ్ మొదలు పెట్టారు. ఎన్టీఆర్ విషయానికి వస్తే మల్లీశ్వరి ఆయనకు 8వ చిత్రం. మల్లీశ్వరి తరవాత వీళ్ళిద్దరూ కలిసి నటించిన చిత్రం 'చండీరాణి'. తన స్వంత బ్యానరు 'భరణి చిత్ర' పతాకంపై ఏకకాలంలో మూడు భాషల్లో 'చండీరాణి' చిత్రాన్ని నిర్మించి, దర్శకత్వం వహించారు భానుమతి. ఇక అప్పటికే 'పాతాళ భైరవి' (1951) 'మల్లీశ్వరి'(1951) చిత్రాల హిట్ తరువాత తారాపథంలో దూసుకు పోతున్న ఎన్టీఆర్ కూడా నిర్మాతగా మారి 'పిచ్చిపుల్లయ్య' సినిమా తీశారు. ఆ తర్వాత ఈ జంట అనేక చిత్రాల్లో నటించినప్పటికీ ఒకే సంవత్సరం విడుదలైన 'తాతమ్మ కల', 'అమ్మాయి పెళ్లి' చిత్రాల వెనుక ఓ చిన్న కథ ఉంది. 'తాతమ్మ కల' చిత్రానికి ఎన్టీఆర్ దర్శక నిర్మాత. అటు 'అమ్మాయి పెళ్లి' చిత్రానికి కూడా భానుమతి దర్శక నిర్మాత. తాతమ్మ కల చిత్రంలో తాతమ్మ పాత్రను పోషించేదెవరో ముందే చెబితే ఆ ఆర్టిస్టును దృష్టిలో పెట్టుకుని డైలాగులు రాయవచ్చని సంభాషణా రచయిత నరసరాజు అనగానే 'ఇంకెవరున్నారు భానుమతిగారు ఒక్కరే' అని ఎన్టీఆర్ అన్నారట. ఆ విషయం తెలుసుకున్న భానుమతిగ 'రామారావు తాతయ్య వేషం వేస్తే.. తాతమ్మ వేషం వేయడానికి నాకేం అభ్యంతరం లేదు' అని అన్నారట. అది విన్న ఎన్టీఆర్ 'ఆమె అడిగింది న్యాయమే కదా' అని ఒక్క క్షణం ఆలోచించి 'ఆల్‌రైట్, తాతయ్య వేషం సృష్టిద్దాం." అంటూ తాతయ్య–తాతమ్మల మధ్య సీన్లు డెవలప్ చేశారు. ఇక భానుమతి తన సినిమా 'అమ్మాయి పెళ్లి'లో తండ్రి వేషం వెయ్యమని ఎన్టీఆర్ ఇంటికి వెళ్లి మరీ అడిగారు. ఆమె అడిగిన వెంటనే ఆయన అంగీకరించడంతో ఇటు 'అమ్మాయి పెళ్ళి' అటు 'తాతమ్మ కల' చిత్రాలు నిర్మించారు. కథా రచన, దర్శకత్వం, నిర్మాణం, నటనా రంగాల్లో వీరిద్దరూ ఎవరికి వారు ఉద్దండులనిపించుకున్నా వారి మధ్య పరస్పర సహకారం ఎంత బాగా ఉండేదో చెప్పడానికి ఈ ఉదాహరణ చాలు.

**రచయితగా...** చిత్రరంగంలో విశేషమైన పేరు ప్రఖ్యాతులు ఆర్జించిన భానుమతి ఆ తర్వాతి రోజుల్లో బుల్లితెరను కూడా అభిమానించారు. సినిమాపై ఉత్తమ పుస్తకంగా 1994లో జాతీయ బహుమతి గెల్చుకున్న ఆత్మకథా కథనం 'నాలో నేను' (విజయచిత్ర పత్రికలో ప్రచురితం) ఆధారంగా ఆమె 'తామరాకుపై నీటిబొట్టు' ధారావాహిక తీసి, జెమినిలో ప్రసారం చేయించారు. తెలుగ సాహిత్యంలో హాస్యాన్ని చిందిస్తూ డాక్టర్ భానుమతి 'అత్తగారి కథలు' రచించారు. అత్తగారి అలవాట్లు, ఇతరులను ఆక్షేపించేందుకు వాడే పదజాలం, రచయిత్రి నిశిత పరిశీలనకు అద్దం పడుతుంది. ఉమ్మడికుటుంబాలు తెరమరుగవడంతో మన తెలుగు కుటుంబాలలో అత్తగారి పాత్ర దాదాపు కనుమరగైంది. తెలుగు సాహిత్యంలో ఆవిర్భవించిన ఉత్తమ ఏకైక తెలుగు హాస్య స్త్రీ పాత్రగా అత్తగారి పాత్ర నేటికీ మిగిలిందని చెప్పవచ్చు. ఒక నటీమణి తన జీవిత కథను తనే సీరియల్‌గా తెరకెక్కించడం అసాధారణమని ఆరోజుల్లో ఆమె అభిమానులు ప్రశంసించారు. అలాగే ఆంధప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు గెల్చుకున్న తన 'అత్తగారి కథలు' పుస్తకంలోని కొన్ని కథలను కూడా బుల్లితెరకెక్కించారు. ఈ కథల్లో భానుమతి అత్తగారిగా, గీతాంజలి కోడలుగా నటించారు.

డాక్టర్ భానుమతీ రామకృష్ణ నవంబరు 1947 చందమామ పత్రికలో చిన్నారుల కోసం రాసిన చక్కటి బుజ్జిగీతం

**ఫిలింకు పాట**
**పిల్లలకు ఆట**
**రాజుకు కోట**
**ఉండాలోయ్ ఉండాలి**

**అత్తకు నోరు**
**దేవుడికి తేరు**
**స్టారుకు కారు**
**ఉండాలోయ్ ఉండాలి**

**స్టేజీకి తెర**
**కత్తికి ఒర**
**చేపకు ఎర**
**ఉండాలోయ్ ఉండాలి**

**యింటికి అమ్మ**
**నిమ్మకి చెమ్మ**
**కొలువుకి బొమ్మ**
**ఉండాలోయ్ ఉండాలి**

**తలుపుకి గడి**
**దేవుడికి గుడి**
**అవ్వకు మడి**
**ఉండాలోయ్ ఉండాలి**

**జూదరికి పేక**
**గొడ్లకి పాక**
**గాంధీకి మేక**
**ఉండాలోయ్ ఉండాలి**

**అరవలకు పొగాకు**
**ఆంధ్రులకు గోగాకు**
**మళయాళులకు తేయాకు**
**ఉండాలోయ్ ఉండాలి**

శివాజీ గణేశన్ చిత్రరంగంలోకి ప్రవేశించిన తొలిరోజుల్లో భానుమతి నటించిన 'స్వర్గసీమ'ను దాదాపు 16సార్లు చూసినట్లు ఆయనే ఓ సందర్భంలో చెప్పారు. ఆ చిత్ర విజయంలో భానుమతికి ఓ ప్రత్యేక స్థానం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాంటి భానుమతితో నాయకుడుగా నటించే అవకాశం శివాజీ గణేశన్‌కు 'కల్వనిన్ కాదలి' (ఓ దొంగ ప్రేమించిన యువతి అని అర్థం) అనే తమిళ చిత్రంలో లభించింది. ఆ తర్వాత మక్కలై పెట్ర మహారాశి', రంగూన్ రాధ, తెనాలి రామన్ (తెలుగులో తెనాలి రామకృష్ణ) ఇత్యాది చిత్రాలలో ఇద్దరూ కలిసి నటించారు. 'రంగూన్ రాధ' చిత్ర విజయోత్సవ సభలో ప్రముఖ రచయిత, తమిళనాడు ముఖ్యమంత్రి పదవిని నిర్వహించిన సి.ఎన్. అన్నాదురై భానుమతి నటనను ప్రశంసిస్తూ ఆమెను 'నడిప్పుక్కొరు ఇలక్కణం'గా (నటనకు వ్యాకరణం) అభివర్ణించారు. అదే ఆ తర్వాత ఆమెకు తమిళ ప్రేక్షక హృదయాల్లో ఓ బిరుదుగా మారింది. జాతీయస్థాయిలో ఆమెకు గల ప్రజాదరణను గమనించి, ఆమెను రాజకీయాల్లోకి ఆహ్వానించడం జరిగింది. ఒంగోలు నియోజకవర్గంలో ఆమెను ఎన్నికల్లో పోటీ చేయమని కోరినా రాజకీయాలు తనకు పడవని ఆమె సున్నితంగా తిరస్కరించారు. ఆమె భర్త, ప్రముఖ దర్శకులు పి.ఎస్. రామకృష్ణ 1984లో దివంగతులయ్యారు.



ఏకైక కుమారుడు డాక్టర్ భరణి వైద్య వృత్తిలో కొనసాగారు.

**పురస్కారాలు...** భానుమతి బహుముఖ ప్రజ్ఞ మన తెలుగు చిత్రసీమకే పరిమితం కాలేదు. ఆమె తమిళం, హిందీ, కన్నడ చిత్రాల్లో కూడా రాణించి, తెలుగు ఖ్యాతిని జాతీయ స్థాయికి విస్తరింపచేశారు. మూడు సార్లు జాతీయ అవార్డులు (అన్నై అను తమిళ సినిమాకు, అంతస్తులు, పల్నాటి యుద్ధం ఇత్యాది తెలుగు సినిమాలకు) అన్నాదురై నడిప్పుకు ఇళక్కనం (నటనకు వ్యాకరణం) అని బిరుదు ఇచ్చి గౌరవించాడు. దక్షిణాది నటీమణుల్లో తొలిసారి పద్మశ్రీ గౌరవాన్ని ఆమె అందుకున్నారు. 1966లో భారతపభుత్వం ఆమెకు పద్మశ్రీ, ఆ తరువాత 2001లో పద్మభూషణ్ పురస్కారాలతో సత్కరించింది. ఆంధ్ర విశ్వ విద్యాలయం (1975)లోను గౌరవ డాక్టరేట్ కళాప్రపూర్ణతోను, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం (1984)వారు గౌరవ డాక్టరేట్ బిరుదులు అందించి సత్కరించారు. 1984 తమిళనాడు ప్రభుత్వం కలైమామణి పురస్కారంతో సత్కరించింది. అదే ఏడాది లయన్స్ క్లబ్ వారు బహుకళా ధీరతి శ్రీమతి అనే బిరుదుతో గౌరవించారు.అన్నిటినీ మించి ఎంజిఆర్ తమిళ నాడు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు భానుమతిని తమిళనాడు ప్రభుత్వ సంగీత కళాశాలకు ప్రిన్సిపల్‌గాను, డైరెక్టర్‌గాను (మూడు సంవత్సరాలు పదవీకాలం) నియమించి గౌరవించడం తనకో మరపురాని అనుభవంగా ఆమె చెప్పుకునేవారు. తమిళ అభిమానులు అష్టావధాని అని కీర్తిస్తూ, ఈమె బహుముఖ ప్రజ్ఞను తలచుకుంటూ ఉంటారు. 1956నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గౌరవ పురస్కారము, 1966లో ఆమె రాసిన అత్తగారి కథలు అనే హాస్యకథల సంపుటికిగాను పద్మశ్రీ బిరుదు ఇచ్చి భారత ప్రభుత్వము ఈమెను సత్కరించింది.ఇదే సంపుటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడెమీ అవార్డు కూడా వచ్చింది.1986లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రఘుపతి వెంకయ్య అవార్డును ఇచ్చింది. ఇదే ఏడాది ఉత్తమ దర్శకురాలిగా అవార్డును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నుండి సత్కారాన్ని అందున్నారు. ఆమె చివరిగా నటించిన చిత్రం పెళ్లికానుక (1998). ఆ తర్వాత సినిమాల నుంచి తప్పుకున్నారు. 80 ఏళ్ళ వయసులో 2005 డిసెంబర్ 24న చెన్నై లోని తన స్వగృహంలో భానుమతీ రామకృష్ణ పరమపదించారు..అయితే బహుముఖ ప్రజ్ఞాశాలిగా భానుమతికి భారతదేశ వ్యాప్తంగా లభించిన గౌరవం మరెవ్వరికీ దక్కలేదు.

2013లో భారత ప్రభుత్వం ఆమె పేరుపై ఒక స్టాంపు విడుదల చేసింది. ప్రఖ్యాత సినీ విమర్శకులు నందగోపాల్ ఆమె గురించి ఇలా అన్నారు. భానుమతి నటి, నర్తకి, గాయకి, సంగీత దర్శకురాలు, సంగీత విద్వాంసురాలు, ప్రిన్సిపల్, స్క్రీన్‌ప్లే రచయిత, డైరెక్టర్, నిర్మాత, స్టూడియో అధినేత, కథా రచయిత, సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, చిత్రకారిణి, విద్యావేత్త. ఇన్ని సృజనాత్మక గుణాలు ఇమిడిన ప్రతిభాశాలిని ప్రపంచ సినిమాలో కానలేం'. 1939లో వరవిక్రయం సినిమాతో నటిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన భానుమతి తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సుమారు వంద చిత్రాల్లో నటించడమే కాక సుమారు 14 చిత్రాలకు దర్శకత్వం వహించారు. నేపథ్య గాయనిగా కొన్ని వందల పాటలు పాడారు. నటిగా, గాయనిగా, దర్శకురాలిగా, సంగీత దర్శకురాలిగా, కథా రచయితగా, నిర్మాతగా తెలుగు సినిమాలలో భానుమతిది ఒక ప్రత్యేక అధ్యాయం. భారతదేశం గర్వించదగ్గ నటీమణుల్లో ఆమె ఒకరు. నటిగానే కాకుండా గాయనిగా, రచయితగా, నిర్మాతగా, సంగీత దర్శకురాలిగా, దర్శకురాలిగా ఆమె అందుకున్న శిఖరాగ్రాలు అనితరసాధ్యమైనవి. ఏడు దశాబ్దాలు ఆమె సినీకళామతల్లికి చేసిన సేవలు అజరామరం.

**– షేక్ అబ్దుల్ హకీం జాని, తెనాలి.**
9949429827
hakeemjani786@gmail.com



దేశముదురు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైనా ముద్దుగుమ్మ హన్సిక మోత్వానీ... తన అందంతో అమాయకత్వంతో తెలుగు ప్రేక్షకులను అభిమానులుగా మార్చేసుకుంది.. మొదట్లో పద్దతిగా కనిపించి అలరించిన ఈ ముద్దుగుమ్మ సినిమా సినిమాకు స్కిన్ షో చేస్తూ రెచ్చిపోయింది. అలాంటి ఈ అందాల ముద్దుగుమ్మ ఒక్క టాలీవుడ్ లో మాత్రమే కాకుండా కోలీవుడ్, శాండిల్ వుడ్ లో కూడా తనకంటూ ఓ ముద్ర వేసుకుంది.. ఇలా అలాంటి హన్సిక 2022 డిసెంబర్ 4న రాజస్థాన్ జైపూర్ లో ముండోటా ఫోర్ట్ ప్యాలస్ లో తన సొంత స్నేహితురాలు మాజీ భర్తనే సోహైల్ ఖతురియాను పెళ్లి చేసుకుంది. పెళ్లి తర్వాత కూడా సినిమాలు చేస్తున్న హన్సిక తనకంటూ ఓ సొంత యూట్యూబ్ ఛానెల్ కు నడిపిస్తూ తన అప్‌డేట్స్ ఇస్తుంటుంది.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 4 ఏప్రిల్ 2025




హాట్ హాట్ ఫోజులతో కుర్రకారు గుండెల్లో సెగలు పుట్టిస్తుంది ఆకాంక్ష శర్మ. గ్లామర్ డోస్ రెట్టింపు చేసి పరువాలన్నీ ప్రదర్శించేస్తుంది. ఫోటో షూట్‌లో ఈ ముద్దుగుమ్మ చేస్తున్న రచ్చ అంతా ఇంతా కాదు. వయ్యారాలన్నీ ఒలకబోస్తూ చిత్తు చేస్తుంది. తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన పిక్స్ వైరల్ అవుతున్నాయి.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 4 ఏప్రిల్ 2025




పొలిమేర ఫ్రాంఛైజీతో నటిగా సూపర్ క్రేజ్ సంపాదించుకుంది హైదరాబాదీ భామ కామాక్షి భాస్కర్ల . విరూపాక్ష, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, రౌడీ బాయ్స్, ఓం భీమ్ బుష్ సినిమాలతో మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న ఈ బ్యూటీ.. 'సైతాన్' వెబ్‌సిరీస్‌లో బోల్డ్ యాక్టింగ్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. పొలిమేర ఫ్రాంఛైజీతో నటిగా సూపర్ క్రేజ్ సంపాదించుకుంది హైదరాబాదీ భామ కామాక్షి భాస్కర్ల. విరూపాక్ష, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, రౌడీ బాయ్స్, ఓం భీమ్ బుష్ సినిమాలతో మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న ఈ బ్యూటీ.. 'సైతాన్' వెబ్‌సిరీస్‌లో బోల్డ్ యాక్టింగ్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. గ్లామరస్ పాత్రలతోపాటు నటనకు ఆస్కారమున్న రోల్స్ చేసేందుకు రెడీ అంటోన్న ఈ భామ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంది. ఈ బ్యూటీ ఖాతాలో మూడు సినిమాలున్నాయి. వీటిలో ఒకటి అల్లరి నరేశ్‌తో కలిసి 12%సూ% రైల్వే కాలనీ సినిమాల్లో నటిస్తోంది. ఈ మూవీ హారర్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోంది.కాగా నవీన్ చంద్రతో కూడా సినిమా చేస్తుండగా.. ఇటీవలే సినిమా పూర్తయింది. కాగా ఈ బ్యూటీ మరోసారి ప్రేక్షకులను థ్రిల్ కలిగించే పొలిమేర మూడో పార్ట్‌లో కూడా నటిస్తోంది.

సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 4 ఏప్రిల్ 2025





అమ్రిత అయ్యర్ భారతీయ చిత్ర నటి, తమిళ సినీ పరిశ్రమలో ప్రధానంగా పనిచేశారు. బిగిల్, కాళి వంటి ప్రముఖ సినిమాల్లో పనిచేశారు. ఆమె థియేటర్లలోకి వచ్చిన మునుపటి చిత్రం బిగిల్ 2019 సంవత్సరంలో. బిగిల్ లో కెప్టెన్ థెండ్రాల్ పాత్ర పోషించింది. గ్రామీణ చిత్రంలో వినయ్ రాజ్‌కుమార్‌తో కలిసి అమ్రిత కన్నడ అరంగేట్రం చేసింది.

ఫరియా అబ్దుల్లా గురించి పరిచయం అవసరం లేదు. 'జాతిరత్నాలు' సక్సస్ తర్వాత అమ్మడు మూడు ...నాలుగు అవకాశాలు వెంట వెంటనే అందుకుంది. కానీ వాటి పరాజయాలు మాత్రం రేసు నుంచి వెనక్కి నెట్టాయి. టాలీవుడ్ లో ఒక్కసారిగా అవకాశాలు కోల్పోయింది. ఇప్పటికీ జాతిరత్నం బ్రాండ్ తోనే ఇండస్ట్రీలో హైలైట్ అవుతుంది. 'మత్తువదలరా 2'తో మళ్లీ బ్యూటీ పేరు వినిపించింది. కానీ కొత్త అవకాశాలు మాత్రం తెచ్చిపెట్టలేదు. ఇటీవలే కోలీవుడ్ పై కూడా దృష్టి పెట్టింది. దీనిలో భాగంగా 'మయిల్' అనే సినిమాకు సంతకం చేసింది. ఇందులో విజయ్ ఆంటోని సరసన నటిస్తోంది. ఈసినిమా షూటింగ్ కూడా పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అయితే ఈ సినిమా రిలీజ్ కు ముందే అమ్మడు ఓ బిగ్ ప్రాజెక్ట్ కి సైన్ చేసింది. స్టార్ హీరో తలపతి విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ డైరెక్టర్ గా ఓ సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో విష్ణు విశాల్ హీరోగా నటిస్తున్నాడు. లైకా ప్రొడక్షన్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుంది. ఇందులో హీరోయిన్ గా ఫరియా అబ్దుల్లాను తీసుకున్నట్లు వార్తలొస్తున్నాయి. కొంత మంది తమిళ సోయగాల్ని పరిశీలించిన జాసన్ తాను రాసిన పాత్రకు ఫరియా పర్ఫెక్ట్ గా సూటవ్వడంతో? ఆమెని ఎంపిక చేసినట్లు వార్తలొస్తున్నాయి. ఇది నిజంగా ఫరియాకి గోల్డెన్ ఛాన్స్ అనాలి. జాసన్ సంజయ్ తండ్రి వారతస్వాన్ని పుణికి పుచ్చుకుని హీరో అవుతాడు? అనుకుంటే అనూహ్యంగా అతడి ఆసక్తి ఫిల్మ్ మేకింగ్ అని తెలియడంతో? అంతా సర్ ప్రైజ్ అయ్యారు. దీంతో అతడి డెబ్యూ సినిమాలో హీరోయిన్ అవ్వాలని చాలా మంది భామలు ప్రయత్నించారు. కానీ ఎవరికీ పనవ్వలేదు.



సినిమా ప్రత్యేక అనుబంధం
స్వేచ్ఛ దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 4 ఏప్రిల్ 2025





ఉప్పెన సినిమాతో ఒకేసారి దర్శకుడు, హీరో, హీరోయిన్ ముగ్గురు కొత్త వాళ్లు పరిశ్రమకు పరిచయమయ్యారు. తొలి సినిమాతోనే 100 కోట్లు కొట్టిన డైరెక్టర్ గా బుచ్చి బాబు సెన్సేషనల్ రికార్డ్ అందుకోగా మెగా మేనల్లుడిగా వైష్ణవ్ తేజ్ తొలి సినిమాతోనే సూపర్ హిట్ అందుకుని క్రేజ్ తెచ్చుకున్నాడు. ఇక అదే సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన కృతి శెట్టి కూడా అదరగొట్టేసింది. ఐతే ఉప్పెన తర్వాత హీరో, హీరోయిన్ వరుస సినిమాలు చేసి ఫెయిల్యూర్స్ చవిచూశారు. కలహాలే లేని ఓ ప్రేమ కథ ఉప్పెన తర్వాత బుచ్చి బాబు మాత్రం తన రెండో సినిమా ఈమధ్యనే సెట్స్ మీదకు తీసుకెళ్లాడు. బుచ్చి బాబు డైరెక్షన్ లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ఒక సినిమా వస్తుంది. ఆ సినిమా షూటింగ్ నుంచి వస్తున్న అప్డేట్స్ తోనే మూవీపై అంచనాలు పెరుగుతున్నాయి. ఐతే ఈ సినిమాలో ఆల్రెడీ హీరోయిన్ గా జాన్వి కపూర్ లాక్ అయ్యింది. బుచ్చి బాబు సినిమాలో సెకండ్ హీరోయిన్ కూడా రాసుకున్నాడని టాక్. ఆ ఛాన్స్ కోసం చాలామంది హీరోయిన్స్ క్యూలో ఉన్నారు. ఐతే ఉప్పెనతో తనకు తొలి హిట్ ఇచ్చిన కృతి శెట్టినే ఆ అవకాశాన్ని వాడుకోవాలని చూస్తుంది. ఉప్పెన తర్వాత కృతి శెట్టి అరడజను పైగా సినిమాలు చేసింది. వాటిలో ఏ ఒక్కటి అమ్మడికి క్రేజ్ తీసుకు రాలేదు. ఐతే మళ్లీ బుచ్చి బాబు ద్వారానే అమ్మడు బ్యాక్ టు ఫాం అవ్వాలని చూస్తుంది. ఐతే ఉప్పెన బేబమ్మ మీద బుచ్చి బాబు ప్రేమ చూపిస్తాడా లేదా అన్నది డౌట్ గా ఉంది. బుచ్చి బాబు మాత్రం తను రాసుకున్న పాత్రకు ఎవరు బెస్ట్ అనిపిస్తారో వాళ్లనే తీసుకోవాలని చూస్తున్నాడు. ఆర్.సి. 16 సినిమా విషయంలో డైరెక్టర్ అసలు ఏమాత్రం కాంప్రమైజ్ అవ్వట్లేదని తెలుస్తుంది. మరి ఉప్పెన హీరోయిన్ కూడా బుచ్చి బాబు సెకండ్ సినిమాలో రిపీట్ అవుతుందా లేదా అన్నది మరికొద్దిరోజుల్లో తెలుస్తుంది. ఈ సినిమాపై మెగా ఫ్యాన్స్ అంచనాలు మాత్రం తారాస్థాయిలో ఉన్నాయి.



బాలీవుడ్ భామ దిశాపటానీ అందాల రచ్చ మామూలుగా ఉండట్లేదు. సోషల్ మీడియాను ఊపేసేలా ఆమె అందాలతో ఫోజులు ఇస్తోంది. ప్రస్తుతం బాలీవుడ్ లో వరుస సినిమాలతో ఈ భామ ఫుల్ బిజీగా గడిపేస్తోంది. కెరీర్ స్టార్టింగ్ లో టాలీవుడ్ లో సినిమాలు చేసింది. ఇక్కడ వరుణ్ తేజ్ సరసన లోఫర్ మూవీలో చేసింది. దాని తర్వాత తిరిగి బాలీవుడ్ వెళ్లిపోయింది. అక్కడే వరుసగా సినిమాలు చేస్తూ స్టార్ ఇమేజ్ సంపాదించుకుంది. మొన్న కల్కి సినిమాలో హీరోయిన్ గా చేసింది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాల్లో ఆమెకు వరుస ఛాన్సులు వస్తున్నాయి. అసలే అందాలను విరివిగా ఆరబోసే ఈ బ్యూటీ.. తాజాగా మరోసారి పిచ్చెక్కించే అందాలతో రెచ్చిపోయింది. ఇందులో తన టాప్ టు బాటమ్ అందాలను మొత్తం చూపించేసింది. ఇంత హాట్ హాట్ గా చూపించడం అమ్మడుకు కొత్తేం కాదు. గతంలో కూడా ఇలాంటి అందాలను ఎన్నో చూపించేసింది. కాకపోతే ఆ ఫోజులు మరింత ఘాటుగా ఉన్నాయి. మరి ఇంత ఘాటుగా అందాలను చూపించిన తర్వాత కుర్రాళ్లు ఆమె ఫొటోలను వైరల్ చేయకుండా ఉంటారా.. అసలే అందాలకు కేరాఫ్ అడ్రస్ లా ఉంటుంది ఈ బ్యూటీ.



అనతి కాలంలోనే స్టార్ హీరోయిన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుంది కీర్తి సురేష్. కెరీర్ ఆరంభం నుండి తెలుగు తమిళ భాషలో , తన నటన అందంతో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ దక్కించుకుంది. ఇక 'మహానటి' మూవీతో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసిన కీర్తి ప్రజెంట్ రూట్ మార్చింది. ఆఫర్ తగ్గడంతో హీరోయిన్‌లు ఇండస్ట్రీ మార్చడం, లేదా స్కిప్ షో చేయడం కామన్. ఇక్కడ కీర్తి కూడా అదే చేసింది బిగినింగ్‌లో సాఫ్ట్ క్యారెక్టర్స్.. పద్దతిగా కనిపించిన ఈ అమ్మడు ఇప్పుడు టోటల్‌గా చేంజ్ అయింది. ఉహించని విధంగా స్కిన్ షో చేస్తూ రెచ్చిపోతుంది. ముఖ్యంగా ఎప్పుడూ సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్‌గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన గ్లామర్ ఫొటోలు షేర్ చేస్తు రచ్చ చేస్తోంది. ఇక రీసెంట్‌గా సౌత్ హీరోయిన్ లు బాలీవుడ్‌లో క్రెజీ ఆఫర్‌లు అందుకుంటున్నారు. ఈ లిస్ట్ లోకి కీర్తి కూడా జయిన్ అయ్యింది. కాని అక్కడ మొదటి చిత్రం తోనే అపజయం ఎదురుకున్న ఈ చిన్నది ప్రస్తుతం 'అక్క', 'రివాల్వర్ రీటా' లాంటి వైవిధ్యమైన కథలతో బిజీగా గడుపుతోంది. అయితే హిందీలో మరో మూవీ కోసం చర్చలు చేస్తున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 4 ఏప్రిల్ 2025





బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తాజాగా లాక్మే ఫ్యాషన్ వీక్‌లో సందడి చేశారు. ముంబయిలోని జియో కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరిగిన ఈ ఫ్యాషన్ షోలో ఎంతోమంది మోడల్స్, ఫ్యాషన్ డిజైనర్లు, సెలబ్రిటీలు పాల్గొన్నారు. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ రాహుల్ మిశ్రా బ్రాండ్ కోసం ర్యాంప్‌పై సందడి చేశారు జాన్వీకపూర్. ఆయన డిజైన్ చేసిన దుస్తుల్లో ఇతర మోడల్స్‌తో కలిసి ఆమె తళుక్కున మెరిశారు. షో స్టాపర్‌గా కనిపించారు. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఆమె ర్యాంప్ వాక్ చేసిన తీరుపై పలువురు నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది ఆమె అదరగొట్టేశారు అని అంటున్నారు.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 4 ఏప్రిల్ 2025




అందాల సుందరి ప్రగ్యాజైస్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ కుర్రకారు మదిని దోచేస్తుంది ఈ చిన్నది. తన హాట్ హాట్ లుక్స్‌తో యూత్‌ను అట్రాక్ట్ చేసుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ, లెహెంగాలో తన అందంచందాలతో కుర్రకారు మనసు దోచేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. మిర్చిలాంటి కుర్రాడు సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయం అయిన బ్యూటీ ప్రగ్యాజైస్వాల్. ఈ నటి తన అందం, నటనతో మంచి గుర్తింపు సొంతం చేససుకుంది. కానీ ఈ సినిమాతో అంతగా గుర్తింపు రాలేదు. కానీ వరుణ్ తేజ్ సరసన కంచె సినిమాలో నటించి మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమా తర్వాత ప్రగ్యాజైస్వాల్‌కు వరగా ఆఫర్స్ అందుకుంటూ, బ్లాక్ బస్టర్ హిట్స్ తన ఖాతాలో వేసుకుంటుంది. ముఖ్యంగా ఈ ముద్దుగుమ్మ బాలకృష్ణ సినిమాల్లో చేస్తూ, వరస హిట్స్ అందుకుంటుంది. బాలయ్య అఖండ సినిమాలో ఛాన్స్ కొట్టేసి మొదటి బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. తర్వాత డాకు మహారాజ్ సినిమాతో రీసెంట్‌గా మరోసారి బ్లాక్ బస్టర్ తన అకౌంట్‌లో వేసుకుంది. ఇలా వరస ఆఫర్స్ తో దూసుకెళ్తున్నా ఈ ముద్దుగుమ్మకు మాత్రం అంతగా అవకాశాలు రావడం లేదనే చెప్పాలి.



వివాహం తర్వాత కూడా కెరీర్‌లో రాణిస్తున్నారు నటి రకుల్ ప్రీత్ సింగ్. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారామె. కెరీర్ ఆరంభం, పెళ్లి గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. మోడలింగ్ రోజుల్లో దక్షిణాది చిత్ర పరిశ్రమ గురించి తనకు పెద్దగా ఏమీ తెలియదన్నారు. తొలి సినిమా అవకాశం వచ్చినప్పుడు ఈ పరిశ్రమ గురించి తెలియక ఆసక్తి చూపించలేదన్నారు. పూరీ జగన్నాథ్ చిత్రానికి కూడా నో చెప్పానని వెల్లడించారు. “కాలేజ్‌లో చదువుకుంటూనే మోడలింగ్ చేశా. ఆ సమయంలో నా ఫొటోలు చూసి కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి తొలి సినిమా అవకాశం వచ్చింది. నిజం చెప్పాలంటే అప్పట్లో నాకు దక్షిణాది చిత్ర పరిశ్రమ గురించి పెద్దగా పరిచయం లేదు. అక్కడి చిత్రాలూ చూడలేదు. దాంతో అవకాశం వచ్చినప్పుడు మొదట ఎంతో ఆలోచించా. వాళ్లు నా తండ్రికి ఫోన్ చేసి మాట్లాడటంతో ‘గిల్లి’లో యాక్ట్ చేశా. సినిమా షూటింగ్ వల్ల చదువు విషయంలో కాస్త సమస్యలు తలెత్తాయి. తొలి చిత్రంతోనే నటన ఎంతగానో నచ్చింది. చదువు పూర్తి చేసి సినిమాల్లోనే కొనసాగాలని నిర్ణయించుకున్నా”

“తొలి సినిమా విడుదలయ్యాక పూరీ జగన్నాథ్ నుంచి ఫోన్ వచ్చింది. ఆయన 70 రోజులు డేట్స్ అడిగారు. దానికి నేను అంగీకరించలేదు. కాలేజ్ ఉందని.. కావాలంటే నాలుగు రోజులు ఇస్తానన్నట్లు చెప్పాను. ఎందుకంటే, సినిమాల్లో ఎన్ని రోజుల వర్క్ ఉంటుందనేది అప్పట్లో నాకు పెద్దగా తెలియదు కాబట్టి అలా మాట్లాడాను.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 4 ఏప్రిల్ 2025 



మహిళా ప్రాధాన్యం ఉన్న పాత్రలతో పాటు, కథా బలమున్న చిత్రాల వైపే దృష్టి సారించే భూమిపెడ్నేకర్ సందేశాత్మక చిత్రాల్లో నటించాలనుందని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. వాస్తవ సంఘటనల ఆధారంగా పులకిత్ తెరకెక్కించిన 'భక్షక్' సినిమాతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు భూమి. ఈ చిత్రం ఇటీవల నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలై మంచి విజయాన్ని అందుకొంది. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో భూమి మాట్లాడారు. ఓటీటీల గురించి కూడా ఆమె చెప్పుకొచ్చారు. "కాలం చాలా మారిపోయింది. థియేట్రికల్ రిలీజ్ అంటే చిత్రబృందంపై కొంత ఒత్తిడి ఉంటుంది. ఎందుకంటే కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద వసూళ్లు రాబట్టలేకపోయినా ప్రశంసలు అందుకుంటాయి. సినీ పరిశ్రమలో ఉన్నవారు ఈ నంబర్ గేమ్ నుంచి బయటపడాలి. నా దృష్టిలో థియేట్రికల్, ఓటీటీ రెండూ ముఖ్యమే. సినిమాలు ఎక్కడ విడుదలైనా కథ నచ్చితే ప్రేక్షకులు ఆదరిస్తారు. నటనతో ప్రభావం చూపించాలి కానీ నంబర్స్‌తో కాదు" అని భూమి పెడ్నేకర్ అన్నారు.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 4 ఏప్రిల్ 2025













నేటి దినపత్రిక
సూర్య చిత్ర
సినిమా ప్రత్యేక అనుబంధం
www. suryaa.com



రాగిణి ద్వివేదిస్